**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.13-09-2021.**

## అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించిన పోలీస్ కమీషనర్ గారు

గత కొంత కాలంగా విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీ విరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు కనుక, దీని వలన మరణించిన లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్ధిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నుండి వైజాగ్ స్టీల్ ప్లాంట్ నందు విధులు నిర్వహిస్తూ ది.06.08.2021వ తేదీన అనారోగ్యం కారణంగా మృతి చెందిన హోంగార్డు శ్రీ కె.దుర్గారావు(49), (హెచ్.జి. నెం-126) గారి సతీమణి శ్రీమతి కె.పైడమ్మ గారికి రూ.5 లక్షల నగదు చెక్‌ను ది.13.09.2021వ తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరి ప్రశాంతి గారు, హోంగార్డ్సు ఆర్.ఐ. శ్రీమతి ఆర్.శిరీష గారు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --